

ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్ బాబా, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

● కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

బోరబండ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ వెల్లడించారు. బోరబండ వినాయకరావునగర్ వార్డు కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సర్కిల్-19 ఉప కమిషనర్ జకియా సుల్తానాతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నవారికి సైతం డబుల్ బెడ్‌రూం ఇళ్లు రాలేదన్నారు. ప్రజలు ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించవద్దన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ధరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దళిత సంఘం నాయకులు

'లక్ష డప్పులు-వెయ్యి గొంతులు'ను విజయవంతం చేయాలి

అమీర్‌పేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న నిర్వహించనున్న 'లక్ష డప్పులు-వెయ్యి గొంతులు' కార్యక్రమానికి మాదిగలు భారీగా తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ మద్దతుదారులు పిలుపునిచ్చారు. బల్కంపేటలో బుధవారం దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వర్గీకరణను ఆలస్యం చేస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో రవీందర్, మిరియాల నవీన్‌రాజు, వెంకటేష్, రమేష్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి

ప్రజావాణికి 7,142 అర్జీలు

బేగంపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7,142 అర్జీలు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 4,860, రేషన్‌కార్డుల కోసం 1,861, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 175, విద్యుత్ శాఖకు 135, రెవెన్యూకు 46, ప్రవాసీ ప్రజావాణికి 1, ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

విద్యుత్ మీటర్లు చోరీ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మీటర్లు చోరీకి గురైన ఘటన ఎన్‌బీటీనగర్‌లో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లాకు చెందిన రంగారెడ్డి ఫిలింనగర్ విద్యుత్ సెక్షన్‌లో లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 3న బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్‌లో విద్యుత్ మీటర్లు పనిచేయడం లేదని ఫిర్యాదు అందింది. దీంతో మూడు మీటర్లు తీసుకొని రంగారెడ్డి అక్కడకు వెళ్లాడు. వైరు మర్చిపోవడంతో మీటర్లను అక్కడే ఉంచి కార్యాలయానికి వెళ్లివచ్చాడు. ఆ సమయంలో అక్కడ మీటర్లు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



డివైడర్ ఎక్కిన కారు

మద్యం మత్తులో డ్రైవింగ్.. డివైడర్ ఎక్కిన కారు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఉన్న యువకుడు కారును అతివేగంగా నడపడంతో డివైడర్ పైకి ఎక్కింది. కేపీహెచ్‌బీకి చెందిన పవన్‌సాయి తన కారులో ఈ నెల 3న రాత్రి బంజారాహిల్స్ తాజ్‌కృష్ణకు వచ్చాడు. ఓ పార్టీకి హాజరై మద్యం తాగాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా జలగం వెంగళరావు పార్కు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టి దానిపై ఎక్కింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సాయికి సైతం ఎలాంటి గాయలు కాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాయిని అదుపులోకి తీసుకొని శ్వాస పరీక్ష చేయగా బీఏసీ 266 నమోదైంది.

ఈగల్ కమిటీ సభ్యుడు పవన్ ఖేరాకు సన్మానం

అమీర్‌పేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎంపవర్డ్ యాక్షన్ గ్రూప్ ఆఫ్ లీడర్స్ అండ్ ఎక్స్‌పర్ట్స్ (ఈగల్ కమిటీ) సభ్యుడిగా ఎన్నికైన పవన్ ఖేరాను హైదరాబాద్ క్లబ్ క్రికెటర్ బెంజమిన్ దబ్బేటా ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బెంజమిన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈగల్ కమిటీ దేశంలో న్యాయపూర్వకమైన ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించనుందన్నారు. ప్రత్యేకంగా మహారాష్ట్రలో ఓటర్ల జాబితా లోపాలపై ఈ కమిటీ పనిచేయనుందన్నారు.



పవన్ ఖేరాను సన్మానిస్తున్న బెంజమిన్

దరఖాస్తులు 66,032.. అర్హులు 8,093

● రేషన్‌కార్డు ఆశావహులకు షాక్ ఇచ్చిన ప్రభుత్వం
● జాబితాల్లో కనిపించని పేర్లు
● ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి నిరాశ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డుల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎంతోమందికి నిరాశే ఎదురైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు తప్పనిసరి కావడంతో చాలా మంది అర్హులు వాటికి దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో ఆశావహులు సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది నవంబర్‌లో చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో తమకు రేషన్ కార్డులు లేవని వేలాదిమంది దరఖాస్తుల్లో పేర్కొన్నారు. అయితే తాజాగా రూపొందించిన జాబితాలో తమ పేర్లు లేవని తెలుసుకుని ఉసూరుమంటున్నారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వర కాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, యూసుఫ్‌గూడ, రహమత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ, వెంగళరావునగర్ డివిజన్ల పరిధిలో 81 రేషన్ షాపులు ఉండగా.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తమకు రేషన్ కార్డులు కావాలని వేలాదిమంది మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే అవన్నీ బుట్ట దాఖలయ్యాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తకు కార్డులు వస్తాయని భావించిన ఎందరికో మరోసారి నిరాశే ఎదురవుతోంది.



రేషన్ కార్డులు (ఫైల్)

పన్నెండు శాతమే అర్హులట

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో తెల్లరేషన్ కార్డుల కోసం 66,000 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 8,093 మందిని మాత్రమే అర్హులుగా తేల్చినట్లు సమాచారం. అయితే అధికారికంగా దీనిపై ఎటువంటి ప్రకటన రాకపోయినప్పటికీ బాబితాల్లో పేర్లు లేని దరఖాస్తుదారుల్లో మాత్రం ఆందోళన నెలకొంది. ప్రజాపాలన కార్యక్రమంతో పాటు గత ఏడాది నవంబర్ 20న నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వేలోనూ ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో 66,032 మంది దరఖాస్తులు అందజేశారు. ఈ మేరకు తెల్లకాగితంపై డిక్లరేషన్ సైతం ఇచ్చారు. అయితే ప్రభుత్వం మాత్రం గత ఏడాది నిర్వహించిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో 8,093 మందిని అర్హులుగా పేర్కొంటూ జాబితా రూపొందించింది. అయితే ఈ నెలలో రేషన్ కార్డుల జారీ ఉంటుందని ప్రభుత్వ వర్గాల నుంచి సమాచారం అందడంతో దరఖాస్తుదారులు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో అని చూసుకోవడానికి వస్తున్నారు. పేరు లేకపోవడంతో అనేక మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సర్వేకు రాని ఎన్యూమరేటర్లు

గత ఏడాది నవంబర్‌లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో చాలా మంది పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఎగువ మధ్యతరగతికి చెందిన వారు తమకు కార్డు లేదని చెప్పారు. అయితే వారు అర్హులా కాదా అనే విషయం తేల్చడానికి మరో సర్వే నిర్వహించారు. దరఖాస్తుదారుల ఇంటికి నేరుగా వెళ్లి వారి అర్హత గురించి పరిశీలించిన అనంతరం ఆ జాబితాను కంప్యూటరీకరించారు. కానీ చాలా ఇళ్లకు ఎమ్యునరేటర్లు వెళ్లనేలేదనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు, సిబ్బంది వాస్తవాలు పరిశీలించకుండా నచ్చిన వారి పేర్లతో జాబితా సిద్ధం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అర్హతలు ఉండి జాబితాలో పేరు లేకపోవడంతో ఆందోళన చెందుతున్న పేదలకు సంబంధిత అధికారులు, సర్వే చేస్తున్న సిబ్బంది సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని, అర్హుల ఎంపిక ప్రభుత్వం చేతిలో ఉంటుందని చెబుతున్నారు. కాగా, మరో రెండు రోజుల్లో కొత్త రేషన్‌కార్డుల పరిశీలన పూర్తి చేసి జాబితాలను అధికారికంగా విడుదల చేయనున్నారు.

ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను నయం చేయొచ్చు

● నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బీరప్ప
● క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ఆస్పత్రిలో ప్రత్యేక కార్యక్రమాలు



అవగాహన వాక్‌లో పాల్గొన్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, డాక్టర్ ఎన్.సత్యనారాయణ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బీరప్ప అన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని పురష్కరించుకొని మంగళవారం నిమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నిమ్స్ అత్యవసర విభాగం నుంచి పంజాగుట్ట ప్రధాన రహదారి వరకు సాగిన అవగాహన వాక్ లో వైద్యులు, వైద్య, పారామెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, రోగుల బంధువులు పాల్గొన్నారు. అనంతరం లెర్నింగ్ సెంటర్‌లో క్యాన్సర్‌పై అవగహన, హదరాబాద్ క్యాన్సర్ రిజిస్ట్రీ డేటా (ఐసీఎంఆర్-ఎన్సీడీఐఆర్) పుస్తకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప మాట్లాడుతూ.. క్యాన్సర్ రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు వారికి ధైర్యం కల్పిస్తే వ్యాధిని జయించవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రాముఖ్యతను, ఐసీఎంఆర్-ఎన్సీడీఐఆర్ పాత్రను మెడికల్ అంకాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ జి.సదాశివుడు వివరించారు. ఆయా కార్యక్రమాలలో డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, డాక్టర్ ఎన్. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్, డాక్టర్ రచన తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ఏర్పాటు అభినందనీయం

● సీపీ సీవీ ఆనంద్

పంజాగుట్ట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): సమాజంలో రోజురోజుకు పుస్తకాలు, న్యూస్ పేపర్ చదివే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఆకర్షణ సతీశ్ ఏర్పాటు చేసిన లైబ్రరీని నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెజారిటీ ప్రజలు సమయం దొరికితే స్మార్ట్ ఫోన్‌లతో గడిపేస్తున్నారని, విద్యార్థిని ఆకర్షణ సతీశ్ తాను చదువుతూనే అందరినీ చదివించేలా వివిధ ప్రాంతాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎవరి వద్ద అయినా పుస్తకాలు ఉంటే ఆకర్షణకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ లీజా రాజశేఖర్, అదనపు మెడికల్ సూపరింటెండెంట్‌లు డాక్టర్ లక్ష్మీభాస్కర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



నిమ్స్‌లో ఆకర్షణ సతీశ్ ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభిస్తున్న సీపీ సీవీ ఆనంద్

సర్టిఫికెట్ల ప్రదానం



గార్డెన్ ఫెస్ట్-2024లో భాగంగా వివిధ సంస్థలు, విభాగాలకు ఉద్యానవన శాఖ సర్టిఫికెట్లు ప్రదానం చేసింది. ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ల్యాండ్ స్కేప్ గార్డెన్‌ల నిర్వహణ మెరుగ్గా చేపడుతున్నందుకు ఉద్యానవన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్‌భాషా నుంచి సోమవారం రవాణా శాఖ జాయింట్ కమిషనర్ రమేష్ చిదుర గోల్డ్ గార్డెన్ సర్టిఫికెట్ అందుకున్నారు.

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



సమావేశానికి హాజరైన అర్చక ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

సంఘటితమైన రాష్ట్ర అర్చక ఉద్యోగ సంఘాలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ అర్చక ఉద్యోగ సంఘాలు సంఘటితమయ్యాయి. ఒకే సంఘంగా ఏర్పడి సమస్యల పరిష్కారానికి అధ్యయన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. వివిధ అర్చక ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మంగళవారం శ్రీనగర్ కాలనీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఉద్యోగ సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలను ఏకరూప విధానంలో ప్రభుత్వానికి,దేవాలయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని సంఘాలు ఒకే తాటిపైకి వచ్చి పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ఛైర్మన్‌గా గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్‌గా బేతి రంగారెడ్డి, కో కన్వీనర్లుగా మార్తి సత్యనారాయణ శర్మ, రవీంద్రాచార్యులు, టి.రత్నాకర్, మురళీధర్ శర్మ, కందూరి కృష్ణమాచారి, తోటకూర వెంకటేశ్వర్లు, చక్రధరాచార్యులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపేంద్రశర్మ మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ పరిధిలో వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, పరిష్కారం కోసం ఏకతాటిపైకి రావడం అభినందనీయమన్నారు.



దీపక్ రెడ్డిని సన్మానిస్తున్న అనూహ్య రెడ్డి

బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా

● పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీని కిందిస్థాయి నుంచి పటిష్టపరిచేందుకు కృషి చేస్తామని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లో మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు పి.అనూహ్య రెడ్డి ఆయన్ను సత్కరించారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఇచ్చిన బాధ్యతలను అదృష్టంగా భావించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు.

ఆర్మీ కల్నల్ పేరుతో బురిడీ..

రూ.1.40 లక్షలు పోగొట్టుకున్న డాక్టర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తాను ఆర్మీ కల్నల్‌ను అని, మెడికల్ సర్టిఫికెట్లు కావాలని వైద్యురాలిని సంప్రదించిన సైబర్ నేరగాడు రూ.1.40 లక్షలు కొల్లగొట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరానికి చెందిన ఓ వైద్యురాలికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి ఆర్మీ కల్నల్‌గా పరిచయం చేసుకున్నాడు. తన వద్ద 90 మంది మహిళా క్యాడెట్స్ ఉన్నారని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాడు. ఒక్కో అభ్యర్థికి రూ.400 చొప్పున మొత్తం రూ.37వేలు ఆన్‌లైన్‌లో పంపిస్తానని నమ్మించాడు. ఆ తర్వాత వైద్యురాలికి వీడియో కాల్ చేశాడు. కల్నల్ డ్రస్‌లో ఉన్న అతడు డాక్టర్ బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ముందుగా రూ.10 పంపిస్తానని, క్రెడిట్ అయినట్లు కన్ఫమ్ చేస్తే మిగిలిన డబ్బులు చెల్లిస్తానని చెప్పాడు. అదంతా నిజమని నమ్మిన బాధితురాలు బ్యాంకు ఖాతా వివరాలు చెప్పింది. ఆ తర్వాత రూ.10 పంపించానని, ఖాతాలో జమయ్యాయో లేదో చెప్పాలని అవతలి వ్యక్తి ఫోన్‌లో అడిగాడు. మెసేజ్‌లు ఓపెన్ చేసిన బాధితురాలు ఎలాంటి డబ్బులు జమ కాలేదని చెప్పింది. తర్వాత బ్యాంకు ఖాతాలను చెక్ చేయగా.. రూ.1,40,972లు డెబిట్ అయినట్లు గుర్తించింది. ఎలాంటి ఓటీపీ రాకుండా, ఏ విషయాలు షేర్ చేయకుండా డబ్బులు డెబిట్ అయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు బ్యాంకు అధికారులను సంప్రదించి నగదు జమ అయిన ఖాతాలను ఫ్రీజ్ చేయించారు.

రథోత్సవం



రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన రథోత్సవం కనులపండువగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను తిలకించారు.

- బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



తహసీల్దార్ అనితారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 46 అంబేడ్కర్‌నగర్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కొంతమంది ఆక్రమించుకొని నివాసముంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొట్టమ్ము రాజు మంగళవారం షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డికి ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల కోసం స్లాబ్‌లు వేసి వదిలేసిందని, అసంపూర్తిగా ఉన్న వాటిలో కొందరు అక్రమంగా నివసిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక నాయకులు కొందరు వాటిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.

అరియాకు కేఎస్‌జీ ఆసరా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఎనిమిదేళ్ల టెన్నిస్ ప్లేయర్ అరియాకు కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ (కేఎస్‌జీ) తోడ్పాటు అందించడానికి ముందుకొచ్చింది. వచ్చే పదేళ్ల పాటు అరియా ఆడే ప్రతి టోర్నమెంట్‌కు తాము స్పాన్సర్‌గా వ్యవహరించనున్నామని ఆ గ్రూప్ యజమాని అభిషేక్ రెడ్డి తెలిపారు. అరియాలోని ప్రతిభ, దేశంలో టెన్నిస్‌కు పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా తాము ఈ స్పాన్సర్‌షిప్‌ను అందిస్తున్నామని అభిషేక్ చెప్పారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఉదయం 11 వరకు అంబేడ్కర్ నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు భారతీయ విద్యా భవన్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 12.30 నుంచి ఒంటి గంట వరకు ఎమ్మెల్యే కాలని ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు అపోలో ఆసుపత్రి ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.





గంజాయి స్వాధీనం చేసుకొని నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న జీఆర్‌పీ పోలీసులు

రైల్వేస్టేషన్‌లో 56.285 కిలోల గంజాయి పట్టివేత

సికింద్రాబాద్‌రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు చేసిన జీఆర్‌పీ పోలీసులు ఓ వ్యక్తి నుంచి రూ 14.07 లక్షల విలువ చేసే 56.285 కిలోల గంజాయిని పట్టుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైల్వే డీఎస్‌పీ జావెద్, సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. మహరాష్ట్ర పూణేకు చెందిన లక్ష్మణ్ సాంబాజీ మొగల్ (36) కూలీ పనిచేస్తున్నాడు. 2006లో రైలు ప్రమాదంలో చేయి కోల్పోయిన మొగల్ ఆర్థిక పరిస్థితి బాగలేక గంజాయి వ్యాపారంతో సులువుగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. మనోరంజన్ అనే వ్యక్తి నుంచి రూ. 14.07 లక్షల విలువ చేసే 56.285కిలోల గంజాయి సరుకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో విక్రయించాలనుకున్నాడు. చత్రాపూర్ రైల్వే స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కిన మొగల్ సరుకుతో జనరల్ బోగిలో ప్రయాణం చేస్తున్నాడు. మంగళవారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 10 ప్లాట్ ఫాంపై ఆగిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో సికింద్రాబాద్ రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. జనరల్ బోగిలో ఉన్న మొగల్‌ను అనుమానస్పదస్థితిలో అదుపులోకి తీసుకుని విచారించగా ఇతని వద్ద నుంచి జనరల్ బోగిలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇతను కొనుగోలు చేసిన మనోరంజన్ అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు అతన్ని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్‌రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తిని రైలు ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం ఘట్‌కేసర్, చర్లపల్లి రైల్వే స్టేషన్ మార్గమధ్యలో గుర్తుతెలియని 30 ఏళ్ల రైలు రాకను గమనించకుండా పట్టాల వెంట వెళ్తుండగా రైలు ఢీకొని బలమైన గాయాలతో అక్కడిక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫలక్‌నుమా రైల్వే స్టేషన్‌లో మరో వ్యక్తి..

బర్కత్‌పుర, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎంఎంటీఎస్ రైలు ఢీకొని డీమార్ట్ సూపర్‌వైజర్ మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్‌లో నివాసం ఉంటున్న సుబ్బారాయుడి కుమారుడు డి.మహేష్ (19) డీమార్ట్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం 7.30 గంటల సమయంలో ఫలక్‌నామా రైల్వే స్టేషన్‌లోని రైల్వే ట్రాక్ వెంట నడుచుకుంటూ వెళ్తుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైలులో 13 తులాల బంగారు నగలు చోరీ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి హ్యాండ్ బ్యాగులో ఉన్న 13 తులాల బంగారు ఆభరణాలను దొంగలు అపహరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట హైదర్షాకోట్‌లో నివాసం ఉంటున్న సంధ్యారాణి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడకు బయలుదేరారు. రైలు షాద్‌నగర్ స్టేషన్ వద్దకు వచ్చేసరికి 13 తులాల నగలతో ఉన్న ఆమె హ్యాండ్ బ్యాగు కనిపించలేదు. దాని కోసం గాలించగా బోగీలోని డస్ట్ బిన్ వద్ద కనిపించింది. అ యితే, బ్యాగ్‌లో నగలు లేవు. దొంగలు నగలను తీసుకొని ఖాళీ బ్యాగ్‌ను అక్కడ పడేసి పారిపోయారు. బాధితురాలు సంధ్యారాణి మంగళవారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

ఆర్మీ కల్నల్ పేరుతో బురిడీ..

- రూ.1.40 లక్షలు పోగొట్టుకున్న డాక్టర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తాను ఆర్మీ కల్నల్‌ను అని, మెడికల్ సర్టిఫికెట్లు కావాలని వైద్యురాలిని సంప్రదించిన సైబర్ నేరగాడు రూ.1.40 లక్షలు కొల్లగొట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరానికి చెందిన ఓ వైద్యురాలికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి ఆర్మీ కల్నల్‌గా పరిచయం చేసుకున్నాడు. తన వద్ద 90 మంది మహిళా క్యాడెట్స్ ఉన్నారని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాడు. ఒక్కో అభ్యర్థికి రూ.400 చొప్పున మొత్తం రూ.37వేలు ఆన్‌లైన్‌లో పంపిస్తానని నమ్మించాడు. ఆ తర్వాత వైద్యురాలికి వీడియో కాల్ చేశాడు. కల్నల్ డ్రస్‌లో ఉన్న అతడు డాక్టర్ బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ముందుగా రూ.10 పంపిస్తానని, క్రెడిట్ అయినట్లు కన్ఫమ్ చేస్తే మిగిలిన డబ్బులు చెల్లిస్తానని చెప్పాడు. అదంతా నిజమని నమ్మిన బాధితురాలు బ్యాంకు ఖాతా వివరాలు చెప్పింది. ఆ తర్వాత రూ.10 పంపించానని, ఖాతాలో జమయ్యాయో లేదో చెప్పాలని అవతలి వ్యక్తి ఫోన్‌లో అడిగాడు. మెసేజ్‌లు ఓపెన్ చేసిన బాధితురాలు ఎలాంటి డబ్బులు జమ కాలేదని చెప్పింది. తర్వాత బ్యాంకు ఖాతాలను చెక్ చేయగా.. రూ.1,40,972లు డెబిట్ అయినట్లు గుర్తించింది. ఎలాంటి ఓటీపీ రాకుండా, ఏ విషయాలు షేర్ చేయకుండా డబ్బులు డెబిట్ అయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు బ్యాంకు అధికారులను సంప్రదించి నగదు జమ అయిన ఖాతాలను ఫ్రీజ్ చేయించారు.



డివైడర్ ఎక్కిన కారు

మద్యం మత్తులో డ్రైవింగ్.. డివైడర్ ఎక్కిన కారు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఉన్న యువకుడు కారును అతివేగంగా నడపడంతో డివైడర్ పైకి ఎక్కింది. కేపీహెచ్‌బీకి చెందిన పవన్‌సాయి తన కారులో ఈ నెల 3న రాత్రి బంజారాహిల్స్ తాజ్‌కృష్ణకు వచ్చాడు. ఓ పార్టీకి హాజరై మద్యం తాగాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా జలగం వెంగళరావు పార్కు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టి దానిపై ఎక్కింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సాయికి సైతం ఎలాంటి గాయలు కాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాయిని అదుపులోకి తీసుకొని శ్వాస పరీక్ష చేయగా బీఏసీ 266 నమోదైంది.

ఘనంగా రథసప్తమి వేడుకలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్‌కుమార్

తిరుమలగిరి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరిలోని సూర్య దేవాలయంలో రథసప్తమిని పురస్కరించుకుని మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మహాసౌర హోమం, అభిషేకాలు, సూర్య నమస్కారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మురళీముదిరాజ్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క దేవాలయం వద్ద అన్నదానం చేశారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

అన్ని వర్గాలనూ ఆకట్టుకున్న ప్రజా బడ్జెట్



వారాసిగూడచౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు

బౌద్ధనగర్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): దేశంలో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్న ప్రజాబడ్జెట్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ అన్నారు. పేదలకు ఉపయోగపడే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మంగళవారం వారాసిగూడ చౌరస్తాలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా రవిప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా యాభై లక్షల కోట్ల బడ్జెట్‌లో ఆరవై సంవత్సరాల దాటిన వృద్ధులకు బ్యాంకులో వడ్డీ మినహాయింపు, కొత్త చెల్లింపుదారులకు మార్పు లేకపోవటం వ్యాపారులకు ఉపాధి కల్పించే ఎంఎస్ఎంఈ రంగానికి లక్షన్నర కోట్లతో యువతకు ఉపాధి చేయుత అందించిన ఘనత మోదీదని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు నేతి సత్యనారాయణ, దత్తు, చైతన్య, సంపత్, సుబ్బారావు, ఓములు, నర్సింగరావు పాల్గొన్నారు.

చెరువుల్లో వ్యర్థాలు డంప్ చేస్తోన్న టిప్పర్లు సీజ్

ఉందాసాగర్, దేవులపల్లి చెరువు వద్ద ఐదు వాహనాలను పట్టుకున్న హైడ్రా



హైడ్రా బృందాలు పట్టుకున్న టిప్పర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

పహాడి హనుమాన్ ఆలయ చైర్మన్‌గా లక్ష్మణ్ ప్రసాద్



ఆలయ చైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్‌తో కమిటీ సభ్యులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నూట యాభై ఏళ్ల చరిత్ర కలిగిన తుకారాం గేట్ పహాడి హనుమాన్ ఆలయ చైర్మన్‌గా లక్ష్మణ్ ప్రసాద్ నియమితులయ్యారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదం భరత్ కుమార్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్ పాల్గొన్నారు. ఆలయ ఈఓ రవికాంత్, ఈఈ అధికారిని అండాళ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారణం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులుగా ఎల్ మూర్తి, కె. విష్ణు, ప్రకాశ్, పి. విఠల్‌రావు, బి.సంతోష్‌కుమార్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆలయ చైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆలయానికి సంబంధించిన స్థలాలపై ప్రత్యేక దృష్టి పెడుతానని ఆలయానికి రావాల్సిన అద్దె డబ్బులు సకాలంలో వచ్చే విధంగా చూస్తానని ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టిపెడతానన్నారు. కార్యక్రమంలో రాంప్రసాద్, రాజుసాగర్, అనంత కృష్ణారావు, శివకుమార్, మంద సురేష్, అంజయ్య, ప్రభాకర్, రమేష్, అశ్విన్, వెంకట్, జగదీష్, జాఫర్, యూసఫ్, ఆమెర్, యాదుల్లా, అబ్దుల్ నిసార్, అరుణ్ కుమార్, రవి, మహిళ నాయకురాళ్లు కొమురమ్మ, లక్ష్మి, చంద్రకళ, సులోచన, నరసమ్మలు పాల్గొన్నారు.

'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' రాష్ట్ర కమిటీ ఎన్నిక



అభివాదం చేస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులు

ఉస్మానియా యనివర్సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మంగళవారం లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ (తెలంగాణ న్యాయ వేదిక) రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా దూస గౌరీశం, ప్రధాన కార్యదర్శిగా జి. కరణ్, ఉపాధ్యక్షుడిగా నరేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా జనార్దన్‌ను ఎన్నుకున్నారు. కాసీం, మధులను ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు దూస గౌరీశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, మన హక్కులను కాపాడటానికి, న్యాయం కోసం పోరాడటానికి 'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘం నేతలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సరస్వతీ విద్యామందిర్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సరస్వతీ విద్యామందిర్‌లో 1998-99లో పదోతరగతి చదువుకున్న నాటి విద్యార్థులు ఒక్కచోటకు చేరారు. నాటి బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకొంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం కళ్యాణ్‌నగర్‌లోని పాఠశాలలో నిర్వహించారు. విజ్ఞానభారతి స్వచ్ఛంద సేవా సంస్థ (విద్యారంగం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతీ విద్యామందిర్ బాలానగర్ విభాగం కళ్యాణ్‌నగర్‌లో 1983లో ప్రారంభమైంది. పాఠశాల ప్రారంభం నుంచి 42 సంవత్సరాల ప్రస్థానంలో బోధకురాలు సుజాత ఎంతోమంది విద్యార్థులకు విద్యాలయం ద్వారా కొత్త జీవితాన్ని అందించారని పూర్వ విద్యార్థులు తెలిపారు. విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి ఎన్.పాపారావు మాట్లాడుతూ.. మాతృభాషను మర్చిపోకుండా జీవిత ప్రస్థానానికి ఉపయోగపడే అన్ని విద్యలను నేర్చుకుంటూ వికసిత భారత్-2047 లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సరస్వతీ విద్యామందిర్‌లో అనేక సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించిన హైమావతి, గిరిజాకుమారి, నాగమణి, సంధ్యారాణి, లక్ష్మీ కోటేశ్వరి, విమల, నాగ్యజ్యోతి, అరుంధతి, రేఖ, పీవీ రావు, వెంకటేశ్వరరావును పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో కోశాధికారి కె.యుగంధర్, విజ్ఞాన భారతి న్యాయ సలహాదారులు రామకృష్ణమా చార్యులు పాల్గొన్నారు. రేపటి బంగారు భవిష్యత్తుకు విద్యుత్ రవాణా సాధనాలు ఉపయోగించాల్సిన ఆవశ్యకత వివరిస్తూ ఎ.డీ.ఎమ్.ఎస్ కంపెనీ ప్రతినిధులు అనిల్‌కుమార్ బృందం నిర్వహించిన మిమిక్రీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



చిలకలగూడ ప్రధాన రహదారిపై మురికినీటి పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న జలమండలి సిబ్బంది

మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

బౌద్ధనగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): చిలకలగూడ కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయం ఎదుట ప్రధానరహదారిపై నిత్యం మురికినీరు పారుతుండటంతో భక్తులు, వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులకొకసారి మ్యాన్‌హోల్స్ పొంగి మురికినీరు ప్రధాన రహదారిపై పారుతుందని దీంతో ట్రాఫిక్ అంతరాయం కలగటంతో పాటు ఆలయానికి వచ్చేవారు అవస్థలు పడుతున్నారు. జలమండలి సిబ్బంది వచ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టినా యథావిధిగా మురికినీరు పారుతుందని స్థానికులు వాపోతున్నారు. మురికినీటి సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేశామని కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు మురికినీటిలో నడుచుకుంటూ వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణ అమలు ప్రకటనపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొ. గాలి వినోద్‌కుమార్

తార్నాక, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంపై దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా సామాజిక న్యాయాన్ని సంచార జాతులకు దక్కేవిదంగా చట్టం తీసుకురావడంతో 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకై దళితులు చేసిన పోరాటం ఫలించిదని, ఈ విజయం అమరవీరులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు దళితుల తరుపున ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దళిత సంఘం నాయకులు

'లక్ష డప్పులు-వెయ్యి గొంతులు'ను విజయవంతం చేయాలి

అమీర్‌పేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న నిర్వహించనున్న 'లక్ష డప్పులు-వెయ్యి గొంతులు' కార్యక్రమానికి మాదిగలు భారీగా తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ మద్దతుదారులు పిలుపునిచ్చారు. బల్కంపేటలో బుధవారం దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వర్గీకరణను ఆలస్యం చేస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో రవీందర్, మిరియాల నవీన్‌రాజు, వెంకటేష్, రమేష్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి

ప్రజావాణికి 7,142 అర్జీలు

బేగంపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7,142 అర్జీలు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం4,860, రేషన్‌కార్డుల కోసం1,861, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 175, విద్యుత్ శాఖకు135, రెవెన్యూకు46, ప్రవాసీ ప్రజావాణికి 1, ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఈగల్ కమిటీ సభ్యుడు పవన్ ఖేరాకు సన్మానం



పవన్ ఖేరాను సన్మానిస్తున్న బెంజమిన్

అమీర్‌పేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎంపవర్డ్ యాక్షన్ గ్రూప్ ఆఫ్ లీడర్స్ అండ్ ఎక్స్‌పర్ట్స్ (ఈగల్ కమిటీ) సభ్యుడిగా ఎన్నికైన పవన్ ఖేరాను హైదరాబాద్ క్లబ్ క్రికెటర్ బెంజమిన్ దబ్బేటా ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బెంజమిన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈగల్ కమిటీ దేశంలో న్యాయపూర్వకమైన ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించనుందన్నారు. ప్రత్యేకంగా మహారాష్ట్రలో ఓటర్ల జాబితా లోపాలపై ఈ కమిటీ పనిచేయనుందన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బైస దేవదాసు తదితరులు

'విచిత్రాలు' పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కార్టూనిస్ట్, రచయిత గట్టుపల్లి సీతారామారావు రచించిన విచిత్రాలు పుస్తకావిష్కరణ సభ మంగళవారం త్యాగరాయగాన సభలో శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జరిగింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన సీనియర్ పత్రి కా రచయిత బైస దేవదాసు మాట్లాడుతూ, ఒకప్పుడు కథలు, కవితలు బాగా రాసేవారని ఇప్పుడు కవిత్వం విరివిగా రాసేవారి వల్ల తెలుగు కవిత్వం వాసి పెరిగిందని, ఇది మరింత పెరిగితే తెలుగు కవిత్వం విశ్వజనీనం అవుతుందన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్, రచయిత, నిర్వాహకులు రఘుశ్రీ, సాహితీవేత్తలు సాధన నరసింహాచార్య, డాక్టర్ లలితవాణి తదితరులు పాల్గొన్నారు.